"అయ్యో! పోయిందే స్వామి! నీ ఇష్టం దేవుడున్నావా యేతకము. వదిరూపాయలకి కాసికి యెంత గోరం జేసినాను యెంత అపద నెత్తి నవు దెప్పేదం రాదు" అంటూ నెత్తి బాదుకొంటూ సావుకారు బిపటి తిరుగుతాన వడి గిల బడిదు. ఒక్కటం యేతలికి గుత్తి కొట్టుంది పోయిదస్సా ఈ వడి ంతలి మూతుర్ని మను

కాదకా వంటూ వుండేవోడు ఒగేళ తోసుందాదే మోవని. తలపు తట్టిందు.

కొండు మీసోటులో తలుపుల్లో వారు లోవంత గోదవగ ఉండది.

తలుపు దెరిశిందెవ్వరో జాసే తలికి సావుకారికి పై పేణాలు పైనే బోయినై. వంటి కింతుబు కోటు కుప్పాలు ఆలుపు. కల్లు కొట్టోడి బామ్మరిది. సాకలి ఈరిగోడు. మంగలి వర్సయ్య; అవతలి ది పాలోళ్ళ ఇబ్రోడు వత్తం. మాంసం కొట్టు వకీపు సాయిబు వురెవిరో కాదామంది వుండా రాడ

"ఏంది, వురికోవట్నారా?" ఎవురో తలాయించిర్రు.

"దణ్ణాలు బాబు. వేతు సావుకారు మక్కెస పూజారి గోయిందప్పా వుండారా యీడ?"

"ఏటికట?"

"అదిలోకింవని దగండెపా"

— అర్పశ్నంవాం చ్చినట్టు ల్లా సూకారు. వీకోడ్లెమ్మంది రా అవి వాగడదిగితే, లేసరా ఉండి పెల్లాసే యుంటు పెట్టుకు రక్షం దవి వాగ తన్నారు. అయినా అక్కనటా నికి తే. అవృతు ముడా కొడుక్కాం టోడు.

"బాబా అడు కన్నాక గోతిలో దింపింపు. పొరుగూరి అవాలెంకట పావిం ఇతగట్టింకమని రెండు దినా లుగలన్నావుడు మా దొడ్డిని గట్టిందు మా గిత్త అయావుడు బుట్టిందే వట్టుంది. ఆ రెండూ కపేటికా గలి యేగా. తూకోణా పొద్దుపోయి రాక మంజేళ రెండింకి రెండు రంగులే ఆ సీమాలోన్నేడు గలిపితే అయ్యి. సోరెం జీవాలు కలిసినై... నేను దబ్బు కెక్కర్తి యెదవనై అడుశేసి నా నెత్తిన రద్దిక పాపం ముట గట్టుకొన్నాను. అపుడు గంగేశి వంతు కేయుంకట సాయం జేత్తాడో నని జరిగిస్తా వుంటే —'

సాహుకారు యావటిటూ ముస లెట్టిండు.

భకంతాలి, 'కొట్లు రెంట్ల గొడ్ల పాకలో బందుకోకట్టి పొయ్యాడు గోయిందప్పా' అంటూ సావు కారు.

"తెంపుకు పోయినయ్యా దుం."

"అట్టయినా దా గుండి పోను పాటి... ...అయిగోంతా ఇన్ను దివ్పుడే వాగరగట్టుకిత— వాకటా న్నాకటి గుర్తుబట్టుకొని పొడునుకొని కుమ్ముకొని పేగులు బొక్కదీనుకొని యింత యెదవవని పేసాకయింకా యెందుకు బతగ నేనుకొన్నె గాబోలు. సచ్చిపోయినై బాబూ—

ఏకేదాది బాటా రోజా వటి రూపాయల లెక్కని వంపాటించి పెట్టి అంబోతు బొయ్యింది. దాంతో బాటు అయిదారొంటల జేసే యుకటుసాయిం అన్నీ గూడా జప్పి సావుకారు గుండె ఆగొన్నాక వచ్చి.

"ఇర్సి! యూంత యెదవ వసి జెశార్రా."

'తత్వరన్నా ఆ పశువులు భయం'

'ఆ గోవిందస్వామికి కంటే ఏ పశువైనా భయం'

'అయ్యా బాబూ నమస్కారం కండికి దణ్ణాలు. కొట్టకండి. నే వెళ్ళికి యెదురు తిరిగే వాణ్ణిగాదు, పోట్లాడే వోణ్ణిగాదు. అదెక్కడున్నాడో చెప్పండయ్యా - అడుగకక తిట్టం రాకపోతే ఏమన్నా యింటికాసి వొచ్చి వదలకుండా దయ్య'

అమ సత సాయిబు ముందు కొచ్చి 'యీడ వెవ్వండాదయ్యా మీ గోవిందస్వామికి' అన్నాడు- 'అయితే మాత్రం ఎద్దు మవు జూడాయిది గాదు. మానినా అదు నీకో పలకదు. అదు - వా పొంచిరంగా. పిల్లా వెవ్వల్లో గిలగిల్లాడ్తావుంటాము.'

'అదా పాపం యెవ్వరన్నా కొట్టేరా?'

'కొట్టక ఎద్దు పూర్నెక్కావున్నా? అదు జేసిన పని.'

'ఏం జేసిందు' అనబోయి ఆత లోనె నోటికి తెచ్చుద్దాం పెట్టడు సావుకారు. అదేం జేసినా జేసే తోద.

'అయుదవ సిన్నకేల్దాకా వంటి పంటులు కూతుర్ని - మ సవాదలాకవి యా యింటి ముట్టా దిరుగొతా



'గాదుతినే తిండిగా ఉందేవి టోయ్ సర్వరూ!'

అందుకే కదండీ మరి నేను పక్క హోటల్లో భోంచేస్తాము...'

వుంటాడు. ఇయ్యాళ ఆదికేం పోగాలం వొచ్చింది. పంతులు కొరక్క తెంపేసినాడు. అన్నా అన్నా అంటూ ఆ యిల్లాలు బావురుమని పావాల్పిందే - ఆయనికి పంతులొచ్చి ఇంటోనికి రాకమట్టిగాని.'

'అదికేం పొయ్యింది, గంట కట్టి మట్టి వుంటాడు.'

'ఒగరివాద అదికి తెలుస్తా, నాన్నా! ఏమి మాల్నె

'లేవట్నుంది గుళ్లో పూజారు చూగ్గానే అక్కడి లేరేమ'

ఆ మేటులో దెబ్బపొయ్యింది పెట్టికి; అక్కడి యవ్వారం.

యీళ్ళంతా యీగ్రేసు ప్రజెంటు [illegible]గు కులాలోళ్ళు యింటట్టా వుండారు. ఈళ్ళందరికి ఇళ్ళుండాయి సొంతాలుండాయి; పెండ్లాం బిడ్డలుండారు. పతివోడికి సెల్లిగో, ఛారోకో, అక్కో, అమ్మో వుండది. ఈళ్ళందరోళ్ళల్లా గోయిందస్వామికి మొక్కులూ, పూజాదిగావడ్డాన సొంతవా, దసువూ వుండది. ఆ సొంత వరో అను అందరోళ్ళల్లోను మెళ్లో వుండాడు యేదో తు జా సేవ [illegible] సెవరోళ్ళు. ఆ సేవటంగో అట్టాయిటూ తు వారంటా, వోయూ లేక వంచ[illegible] జేత్తాడు

> ## రచయితలకు మనవి
>
> 'జ్యోతి'కి రచనలు పంపే వారు అనిపించరించబడిన వక్షంలో వాటిని త్రిప్పి పంప గోరితే రచనతో బాటు తగినన్ని స్టాంపులు జతచేసి పంపించాలని మనవి. తగిన స్టాంపులు కాక తరువాత స్టాంపులు పంపవద్దని, అట్టి వారికి రచనలు త్రిప్పి పంపడం కష్టసాధ్యమని గుర్తించాలని మా విజ్ఞప్తి

అంత దూరం దేనికి - ఈ పూజారోడే గనా, పెళ్లాయి మాదక్కొచ్చిన తన కూతుర్ని - కావరం జేత్తా తన యింట్లో మూడా కోడర్ని, పెద్దదై రావాల్ల కిష్టా అనుకుంటుండా తన బతుకాన్ని నానా అగం జేసింది! ఏంత నిజవో ఏంత అబద్ధవో వన్నారం తత్సరికి తెలి; ఆ యూరోళ్ళ కెరుక,

●


మర్రోజు తెల్లారే కలికి గుళ్లో నిండా జెనం గుంపులు మోగటల్లో ఊరెన్ని తేరతెత్తా వుంటాయి ప్రెజ. వొచ్చేవోళ్ళూ ఎళ్ళేవోళ్లూ తీర్థాల కింతుంది,

అవి... ...గన్నేరు సెట్టు కింద గోయిందస్వామికి కూచుని వుంటాడు. తనికి తేపలూగాల్లో సెట్టు కున్నా అదికి పుల్లగా గుండు గీకిన. అయితే అంతమాత్రం దానికే యింత గొడవెందుకు

అట్టగాదు అది గుళ్లోవోళ్ళందరు గట్టి దిన్నరేత్తిరి కికసాటుకింకకి దీకపొయ్యిన్రు... ...ళ్ళ మాటవు వుండాడు — ఇడికి నాయి కత్తికోత బాగాదెబ్బ వొ దరం దెబ్బ...

ఇగనేమిం... గోయి నస్వా... వనంతె ఆసింక అడోళ్ళ తేని జూపి సటకలు మింగాల్చిందె జకీరు సాయెబు ... ఆది మొగతనాన్ని వున్నం గట్టుకుంట.

□□□



[గత సంచిక తరువాయి]

64

గోమతి పరీక్షలవుతున్న వారం రోజులూ రెండు పూటలా గోపాలం దగ్గరికి వెళ్ళేది. ఒక్కసారి కూడా గోవిందు దానిని ఉపయోగించుకోలేదు. గోపాలం స్వయంగా వచ్చి ఇదేమని అడగలేదు.

"బహుశ ఆడికి కోపం వచ్చి ఉంటుంది. లేకపోతే ఇన్ని రోజులు మనింటికి రాకుండా ఎప్పుడూ జరుగ లేదు" అంది గోమతి.

"దెయ్యాన్ని వేదానికి నాపై ఎవరు కోపగించుకొన్నా, నేను చేయాలి గేది ఏమీ లేదు గోమతీ! ఆడికి కష్టం కలిగించాలని కాని కించపరచాలని గాని నేను అనలేదు. కాపుల్లో విహరించడ, మేకల్లో [illegible]; అది నాతివిత్త కాదు. ఈ జన్మలో దానిని పొందనన్న నమ్మకం కూడా నాకు లేదు. దానికోసం ఎగబడి, అందుకోలేక కుంగిపోవడం నాకిష్టం లేదు. ఉన్నదానితో తృప్తి పొందేందుకు ప్రయత్నించడం నా అలవాటు" అన్నాడు గోవిందు.

గోవిందు తన్ను ఎత్తిపొడిచిండి అమాయకంగా అన్నాడని గోమతి గ్రహించింది. "నువ్వు ఉద్దేశంతో చెప్పి ఉండవని, అక్కడి వచ్చిన కష్టం [illegible]. ఏమైనా పెద్దవాళ్ళు ఎక్కడైనా [illegible] ఉంటారు" ఏమైనా చెప్పింది గోమతి.

అటు కూరలు తరుగుతున్న రంగమ్మ

ఆలా ఆక్షలు వేసుకొంటున్న గోవిందు ఒక్కసారిగా అరిచాడు "ఈమెకేం అయింది" అన్నట్లు గోమతి వంక చూసేడు.

గోమతి ఏమంటుందో ఆమెకే తెలియదు. ఏదో సమయంలో మూలికం వచ్చిన దానిలా నోటికొచ్చినట్టు మాటవస్తే అంతా అనేస్తుంది. తన్ను తరువాత ఎలా ఎందుకు అన్నానా అని బాధపడుతుంది.

ఆరోజు కూడా మాట తోలు జారేక మనసులో ఎంతో బాధ పడింది!

"క్షమించు గోవిందూ, ఏదో తొందరపాటుగా అలా అనేసేను" అంటూ ప్రతిమాలుకొంది.

జరిగిన కథ

గోమతి, గోవిందుచిన్ననాటి నేస్తాలు. వారివి ఇరుగు పొరుగు ఇళ్ళు. వారి అల్లరికి వూరూ వాడా ఏకమయ్యేది. ఇలా వుండగా గోమతి తండ్రి రామనాథం ఒకనాడు తల్లి దండ్రులులేని తన మేనల్లుడు గోపాలాన్ని యింటికి తీసుకు వచ్చాడు. వాడిని పెంచి పెద్దచేసే భారం తనపై వేసుకున్నాడు. గోమతిని వాడికిచ్చి పెళ్ళిచేయాలని రామనాథం దంపతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అతనికి పెద్దచదువు చెప్పించారు. కాని, గోమతి తన్నుగాక గోవిందును ప్రేమిస్తున్నదని భావించి గోపాలం ఆమెను పెళ్ళి చేసుకోనని చెప్పివేశాడు. గోమతి పెళ్ళి గోవిందుతో జరిగిపోతుంది. ఒకనాడు గోవిందు పనిచేస్తున్న ఫ్యాక్టరిలో యాక్సిడెంటుకులోనవుతాడు. కృత్రిమపాదంతో హాస్పిటల్ నుండి యింటికి వచ్చాడు గోవిందు. గోమతి జీవితంలోకి తిరిగి గోపాలం వస్తాడు. పెద్ద హోదాలో వున్న అతడు గోమతికి మంచి ఉద్యోగం ఇప్పిస్తాడు.

గోపాలం ప్రవేశంతో ఊహించలేని అనేక మార్పులు రాసాగినై. దాంతో గోవిందు మనసు కకా వికలమై పోయింది. గోవిందు నోదార్చాలని గోమతి ఎన్నో విధాల ప్రయత్నిస్తూంది —

"క్షమించడానికి ఇందులో ఏ తప్పు ఏముంది గోమతీ! నీ మనసులో ఉన్న మాటనాఎదుట అనడానికి నీ కెప్పుడూ స్వాతంత్ర్యం ఉంది. దానివల్ల నాకుబాధ కలిగితే అది నేరే సంగతి.

"ఎంతకు పూర్వం నువ్వు అన్న మాట వల్ల బాధ కలుగు లేదు. ఈ విధంగా మాటలా డుకుంటూ సంసారం చేయవలసి వచ్చినందుకు నీమీదా, నామీదా జాలి కలిగింది. కానీ నాకు తెలుసు గోమతీ! నేనొ ఉ కూ పనికిరాని అశక్తుణ్ణి అని తె



వాళ్లి. అందువల్లనే ఏదో విధంగా ఈ పరిస్థితి పరిదిద్దలేక పోతున్నాము.

'కాని ఏదో రూపంలో దీనికి పరిష్కారం అవసరం గోమతీ! ఎల్లకాలం ఇదే రీతిగా జరగడం పోస్సాధ్యం'

గోవిందు ఏ విషయాన్ని మనసులో ఉంచుకొని ఆమాట అన్నాడో గోమతి లోతుగా తరచి చూడలేదు. తన తొందరపాటు మాటలకి అతను అంత ఘాటుగా స్పందించి ఉండదనుకొంది.

'ఇంకెప్పుడూ ఇలా నా మాటలు గోవిందూ! నిన్ను గురించి తొందరగా ఒక్క మాట అనను' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకొంది గోమతి.

గోవిందు మెల్లగా లేచి ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొని 'పిచ్చి

గోమతి, నీ కంటితో నీరు చూస్తుంటే నా మనసు నన్ను వెక్కిరిస్తుంది. నా అశక్తతని ఎత్తి చూపుతుంది. అది నేను సహించలేను. భరించలేను" అన్నాడు.

దుఃఖంగా ఉండే గోవిందు చేతులు పలచబడి, పచ్చనరాలు పైకి కన్పిస్తున్నాయి. ఉండవలసిన కన్నా కొంచెం వెచ్చగా ఉంది ఒళ్ళు.

"ఈ పరీక్షలూ, చదువుమూలంగా నీ ఆరోగ్యం బాగా దెబ్బతింది గోవిందూ! రేపు డాక్టరు దగ్గరికి తప్పక వెళ్ళాలి" అంది గోమతి ఆత్రంగా.

"అవసరం అనుకొన్నప్పుడు నేను వెళ్తాలే. నువ్వేం కంగారు పడకు" అన్నాడు గోవిందు నెమ్మదిగా.

65

గోవిందుకి మానసికంగా, శారీరకంగా ఉత్సాహం, ఉత్తేజం కలిగించే ఉద్దేశంతో, అతనికి దగ్గరగా కాలం గడపాలని నెల రోజులు ఆఫీసుకి సెలవు పెట్టింది గోమతి.

కాని పదిహేను రోజులు గోవిందుకి ఎదురుగా కూర్చుని మార్పులేని జీవితం అనుభవించేసరికి ఒక విధమైన విసుగుదల, దాని నుండి బయటపడాలనే కోరికా కలగసాగేయి. అతి కష్టంమీద మరి నాలుగురోజులు గడపగలిగింది. ఇటు మీదట ఆమె కాలు ఆ ఇంటి నిలువలేదు.

ఉదయాన్నే ఆఫీసుకి బయలుదేరుతున్న కోడల్ని చూసి, "నీ సెలవు ఇంకా కొది రోజులు ఉంది కదూ" అంటూ ప్రశ్నించింది రంగమ్మ.

"ఏవో అర్జంటు పనులు పూర్తి కావాలిట. వెంటనే వచ్చి జాయిన్ అవమని ఆఫీసు నుంచి ఉత్తరం వచ్చింది" అంది గోమతి.

నిజానికి పది రోజులకి పైగా ఉన్న సెలవును రద్దుచేసుకొంటూ తనే ఆఫీసుకి ఉత్తరం వ్రాసింది గోమతి.

"వచ్చేశా అమ్మా! నువ్వులేని ఈ ఇరవై రోజులు ఆఫీసు ముఖంలో కళాకాంతులు లేవనుకో" అన్నాడు ముసలి హెడ్‌గుమాస్తా కుర్రకారు గుమాస్తాల వంక చూస్తూ.

"అయినదానికీ కానిదానికీ బాస్ ముఖం మాడ్చుకొని ఒకటే చిటపట ఇంక చల్లబడుతుందులే" గోమతి అందానికి అసూయపడే అమ్మాయిలు ఆమెకి వినపడేలా గుసగుసలాడేరు.

'గోవిందరావుగారికి ఎలా ఉంది?' మోహనరావు ప్రశ్నించేడు.

'ఇప్పుడు కులాసాగానే ఉంది?' నోట్ పుస్తకం, పెన్సిల్ చేతిలోకి తీసుకొంటూ గోమతి జవాబు చెప్పింది.

వ్యక్తిగతమైన ఆలోచనలని పక్కకి నెట్టి, పనిలో మనసు లగ్నం చేసి ఒకరోజు ఆఫీసులో గడిపేసరికి

గోమతి మనసు కొంచెం తేలిక పడింది. అలవాటు పడిన దారిలో ప్రవహించే కేటవృత్తు నమ్మకంగా ముంచుకువచ్చే పాదాల్లా గంటలు, అనాయాసంగా గడిచిపోయేయి.

సాయంకాలం ఆఫీసు నుంచి గోపాలం ఇంటికి వెళ్ళింది గోమతి. గోవిందు చేసినపనికి క్షమాపణ చెప్పుకోవలసిన విధి తనమీద ఉన్నట్లు ఆమె భావించింది.

గోమతిని చూస్తూనే గోపాలం ఆత్రంగా చేతులు ముందుకి చాచి ఆహ్వానిస్తూ 'ఎంత కాలానికి వచ్చేవు గోమతి! ఇంక నువ్వు ఎప్పటికీ నా యింటికి రావేమోనని ఎంతగా ఆందోళన చెందేను' అన్నాడు.

'అంత కంగారు పడిన వాడివి, గోమతి ఏ కారణంవల్ల రాలేదని ఒక్కసారైనా తొంగిచూసి పోయేవా?' ఎంతో సహజంగా నవ్వుతూ అనేట్లు ఆ మాట అనాలని గోమతి ప్రయత్నించింది. కాని అంతకాలం గోపాలం రాలేదన్న కోపం, వ్యథ ఆ మాటలో లీలగా ధ్వనించేయి.

'కాదు, ఆ పరిస్థితిలో నువ్వు మాట మాత్రం లేకుండా వెళ్ళిపోయేక మీ ఇంటికి వచ్చి నిన్ను చూసే సాహసం నకు లేకపోయింది గోమతీ! నన్ను నిరసిస్తావేమో. నా గురించిన ఆలోచనలు పూర్తిగా నీ మనసులోంచి తొలగించేవేమో, మగనాలివైన నీ మీద ప్రేమని చంపుకోలేని నన్ను అసహ్యించుకొన్నావేమో - అని భయపడ్డాను. కాని, ఇప్పుడు... ఇప్పుడు... నువ్వు తిరిగి వచ్చేవు గోమతీ... ఈ రోజు నా కెంతో తృప్తిగా ఉంది. ఇంతకన్న నేను ఏం కోరబోవడం లేదు' అన్నాడు తేలిక పడిన మనసుతో గోపాలం.

గోమతి గోపాలం మాట సాంతం వినలేదు. 'నా గురించిన ఆలోచనలు నీ మనసులోంచి తొలగించేవేమో' అన్న మాట సుడిలా ఆమె మనసులో తిరుగసాగింది. అలా చేయగలిగితే గోపాలాన్ని పూర్తిగా మరచిపోగలిగితే ఈ వ్యామోహానికి దూరంగా తొలగిపోగలిగితే... కాని... ఎలా... ఎలా... ఎలా?

గోపాలం ఆకర్షణలనుంచి, అతడు అనుభవిస్తున్న జీవితంలోని తీయదనం నుంచి తన్ను తాను రక్షించుకోవాలని గోమతి మనసు కోరుకొంది; క్రియలలో ఓడిపోయేది. గోవిందు సాన్నిధ్యంలో నిశ్చయించుకొనేది; అతని పరోక్షంలో దానిని మరచిపోయేది. తాను నడుస్తున్న దారి కంటకావృతమైనదని, దానిని సరసనే చక్కనైన బాట ఉందని గోమతికి తెలుసు. అయినా కాళ్ళు అటే లాగేవి, మనసు అటే మళ్ళించేది.

చలికాలంలో ఇంటిని ఎటువంటి అచ్ఛాదనాలేని వాడికి నిశిరాత్రి

సమయంలో ఎవరో వేసిన చితుకుల మంటలా కన్పించేవాడు గోపాలం. ఒంటిలోని రక్తాన్ని గడ్డకట్టించేలా బాధిస్తున్న ఆ చలినుండి తప్పుకోడానికి వెచ్చదనం కావాలి. ఎదురుగా ఉన్న ఆ మంటలో వెచ్చదనం లేదు. కాని చలితో మొద్దుబారిన శరీరానికి వేడి వెంటనే సోకదు. తగినంత వెచ్చదనం ఇంకా లభ్యం కాలేదని ముందు ముందుకిపోతే... ఫలితం ఒళ్ళు కాలుతుంది కాలిన చోట బొబ్బలెక్కుతాయి. చేతనైనంతకాలం మనిషిని బాధపెట్టి మచ్చగా మిగిలిపోతాయి. ఒక్కొక్క సమయంలో మనిషి ఆత్మాహుతికిపోతే సజీవదహనం అనే ప్రమాదం ఉంది అంత అనర్థం అందులో ఉన్నదని తెలిసినా చలితో వణికే మనిషి ఆ వేడినుంచి దూరంగా పోలేడు.

గోమతి పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. తను వేస్తున్న ప్రతి అడుగు తనని ఎటు లాక్కుపోతున్నదో ఆమెకి తెలుసు, ఆ దారినుంచి తప్పించుకోవాలంటే తను ఏం చెయ్యాలో తెలుసు. కాని ఆ తెలిసిన విషయాన్ని ఆచరణలో పెట్టే శక్తిని ఆమె కోల్పోయింది.

66

రెండు నెలలకాలం, గోమతిని, గోపాలాన్ని మరికాస్త దగ్గరికి తీసింది. గోవిందుతో గోపాలం చెలిమిలో ఏదో అపశృతి సన్నగా ధ్వనించింది. ఆ కాలంలో గోపాలం వారింటికి ఒకటి రెండుసార్లు కన్న అధికంగా రాలేదు. గోమతి మాత్రం క్రమం తప్పకుండా వారానికి నాలుగైదుసార్లయినా గోపాలం ఇంటికి వెళ్ళి వస్తుండేది.

సాధారణంగా వారింటి వెనుక లాములో ఇద్దరూ కూర్చొని చిన్ననాటి కబుర్లు చెప్పుకొనేవారు. గోపాలం వేస్తున్న చిత్రాల గురించి మాట్లాడుకొనేవారు. ఆఫీసులో పని అంతగా లేని రోజున ఏదైనా మ్యాటినీ సినిమాకు పోయేవారు.

ఇంటా, బయటా మొదట్లో గోమతిపట్ల, గోపాలంపట్ల ఉండే గౌరవం క్రమేణా సన్నగిల సాగింది. పదిమంది పది రకాలుగా అనుకొంటున్న మాటలు కొన్ని గోవిందు చెవుల పడేవి. కాని, వాటిని పట్టించుకోకుండా నడుచుకోవాలని ప్రయత్నించేవాడు. కనీసం వాటికి ప్రాముఖ్యం ఇవ్వనట్లు నటించేవాడు. వారిద్దరిపట్ల అతనికి వల్లమాలిన నమ్మకం ఉన్నట్లు మాట్లాడేవాడు.

కాని అతని మనసులో రగులుతున్న అగ్నిగుండాన్ని, దానికి సమిధలుగా ఉపయోగపడుతున్న గోమతి ప్రతి చర్యని రంగమ్మ గ్రహించకపోలేదు. ఆ తల్లిహృదయం భయంతో

కల్పించిపోయేది. కానీ ఏమి చేసినా కి ఏమి చెప్పడానికి ఆమె అవకాశం లేదు అలాగని చూస్తూ ఊరుకొంటే ఏమి జరుగుతుందో ఊహించుకొంటూ కూడా ఆమె మనసు ఒప్పలేదు. ఏదో ఒక విధంగా ఆ ఇంటిపై విరుచుకు పడనున్న అపదని తప్పించవలసిన విధి తనపై ఉందని రంగమ్మ నిశ్చయించుకొంది.

అలవాటు పడిన రీతిగా కాస్త ఆలస్యంగానే ఇల్లు చేరింది గోమతి. అప్పటికే గోవిందు భోజనం ముగించి గదిలో ఏదో చదువుకొంటూ పడుకొన్నాడు గోమతి రావడం చూసి వచ్చావా అన్నట్లు ఒకసారి అటు చూపు తిప్పి తిరిగి పుస్తకంలో నిమగ్నమయిపోయేడు.

ఇటీవల కాలంలో గోవిందు కన్పించిన పుస్తకమల్లా చదవడం మొదలుపెట్టేడు. పుస్తక పఠనంలో లగ్నమైన అతని మనసు కొత్త విషయాన్ని చాలవరకు విస్మరించ ప్రయత్నించేది. ఒక విధంగా గోమతి కాళీ చేసి పోయిన స్థానాన్ని ఆ పుస్తకాలు, వాటిలోని భావాలు ఆక్రమించుకొన్నాయి వాటిలో తనకి కావలసిన ఉదార్పు, సానుభూతి, దుఃఖాన్ని నూతిగా చూడగలిగే ధైర్యం, పరిస్థితులను నిష్పక్షపాతంగా పరిశీలించి, కార్య నిర్వహణకి పూనుకొనే నిశ్చలతత్వం అన్నీ లభ్యమవుతాయన్న నమ్మకం కుదిరింది. ఇంతలో వాటితో చెలిమి గోపాలం స్నేహం కన్న, గోమతి ప్రణయం కన్న, కన్నతల్లి అనురాగం కన్న మిన్నగా కన్పించింది గోవిందుకి.

గోమతి భోజనం వడ్డించి రంగమ్మ దగ్గర వచ్చి కూర్చుంది. ఏదో చెప్పాలనే ఉద్దేశ్యంతోనే ఆమె అలా వచ్చి కూర్చుందని గోమతి గ్రహించింది, కాని అడిగి తెలుసుకొనే ధైర్యం ఆమెకి లేకపోయింది.

“గోవిందు భోజనం అయిందా?” ఏదో ఒకటి అడగాలన్నట్లు అడిగింది.

రంగమ్మ ఆ మాటకి జవాబు చెప్పలేదు. తను చెప్పాలనుకొన్న విషయం ఎలా ప్రారంభించాలా అని ఆలోచిస్తున్నది.

గోమతి భోజనం పూర్తిచేసి చెయ్యి కడుక్కొంది. రంగమ్మ అంటు గిన్నెలు సర్దడం మానేసి ఆమె వెనుకనే వరండాలోకి వచ్చింది.

“నీకేం పనిలేకపోతే కొంచెం సేపు ఇలా కూర్చుందాంరా” అంటూ చాప పరిచింది.

గోమతి మౌనంగా వచ్చి కూర్చుంది. గదిలోంచి గోవిందు ఖంగ్ ఖంగ్ మని రెండుసార్లు దగ్గేడు రంగమ్మని కర్తవ్యం ముందుకు తోసింది.

“చూడు గోమతీ! నీతో కొన్ని విషయాలు చెప్పాలని ఎన్నోరోజులు గానో అనుకొంటున్నాను కాని

ఎప్పటికప్పుడే కమతం కలిసి రావటంలేదు. ఇలా ఆలోచిస్తూ కూర్చుంటే ఇంక ఎవ్వరికి చెప్ప వలసిన అవసరమే లేకుండా పోతుం దేమో ఏ...'

'గోవిందు ఆరోగ్యం గురించేనా అత్తయ్యా నువ్వు చెప్పేదేది? తను చిన్నవాడేం కాడు. ... కదా. ముందూ వెనకా మొండికేస్తే నేనేం చేసేది చెప్పు? అమ్మ ధ్యాస కొన్ని మాత్రలు నీరసంగా ఉన్నా అలాగే నడిపిస్తున్నాడు. డాక్టరు విశ్రాంతి అవసరం అంటే వినిపించుకోకుండా అర్ధ రాత్రి దాకా మేలుకుని ఆ చదువు చూస్తున్నాడు కదా! పరీక్షలో, పాడో అయితే చదివినా అర్థం ఉంది. ఇటీవల గోవిందుకి ఏమయిందో కాని నేనేం చెప్పినా వినిపించుకోడమే లేదు. నువ్వయినా చెప్పి చూడు అత్తయ్యా' అంది గోమతి ఆమె చెప్ప బోయేది తనకి ముందే తెలిసిన ధోరణిలో.

'ముందు నేను చెప్పాలను కొంటున్నది పూర్తి కానీ గోమతీ! అటు తండ్రి ... వాడి అదృష్టం ఈ వయసులో నేను చెయ్య గలిగేది ఏమీ లేదు కదా!

'చిన్ననాటి నుంచి నీ నీడలో వాడిని పెంచేవు. నీ మాట మీద వాడిని నడిపించేవు. ఇవాళ ఏమో...

జరగలేదంటున్నావు. అదే నిజమైతే ఇలా ఎందుకు జరిగిందో ఒక్క సారైనా ఆలోచించావా గోమతీ పరిస్థితి మామూలుగా అయ్యేందుకు ఏ మాత్రమైనా ప్రయత్నించావా? నువ్వు అంతుపాటులోలేని ఏవో ఆనందాలకోసం పరుగులు తీస్తుంటే వాడు నీ చేయి తప్పించుకొని దూరంగా తరలి పోతుంటే, ఇది మీ దాంపత్య జీవితంలో శుభ పరిణామం కాదమ్మా!

"నిజమే, బయటి ప్రపంచంలో ఎన్నో అందమైన జీవితాలు, ఆనం దానికి విలువైనవి ఉండవచ్చు. కాని అవి నీవికావు అటువంటి బ్రతుకు నీకై ఆ పరాత్పరుడు నిర్ణయించలేదు. నీది కాని దానిపై వ్యామోహం పెంచుకొని, నీది అయిన జీవితానికి, నీ వారు అనుకొన్న మనుష్యులకి దూరం అవుతున్నావు."

"మగడు, సంసారం కలగృహిణివి. పరువు మర్యాదలు కల కుటుంబంలో పుట్టి పెరిగిన పిల్లవి, ఒకరిచేత వేలెత్తి చూపించుకొనే పనులు చేయ తగునా గోమతీ!"

"ఎందరో ఆడవాళ్ళు అవసరాలు కూడ ఉద్యోగాలు చేసుకొంటున్నారు. వారంతా ఇల్లు పట్టకుండా ఇలాగ తిరుగుతున్నారా? ఈ ఇంటిలో నేను లేకుంటే ఏమిచేసే దానివి? వాడిని ఇంటిలో వదలి నువ్వు ఇలా తిరగ గలిగే దానివా?

"అవిటివాడైనా, అక్కరలేని వాడైనా వాడు నీ భర్త. ఆ మూడు ముళ్ళు పడిననాడే వాడితో నీ జీవితం ముడిపడిపోయింది. అవి తెంచుకోవాలనుకొన్నంతమాత్రాన తెగిపడే బంధాలు కావమ్మా ఇవి. మనం పుట్టి పెరిగిన వాతావరణం, మన సంఘపు కట్టుబాట్లు మనకాళ్ళకి బంధాలు వేసాయి. వాటిని వదిలించుకొని ఎంతో దూరం పోలేము పోవాలని ప్రయత్నించినా విడచిన అలవాటు గుర్తులు జీవితం పొడుగునా తారస పడుతూనే ఉంటాయి.

కాస్త మంచి, మర్యాదా చూసుకొని మసలుకోవడం నేర్చుకో అమ్మా. కావాలని కోసుకొన్న కాయలు, పసిగా ఉంటే కొరికి పారవేయడానికి ఇవి ప్లీడరుగారి పెరట్లో జామకాయలు కావమ్మా. చీము, రక్తం ఉన్న నిండు జీవితాలు. నువ్వు ఆనాటి చిన్నారి గోమతివి కావు. బరువు బాధ్యతలు తెలుసుకొని మసలుకోవలసిన గృహిణివి" అంది రంగమ్మ తన మనసు తేలిక్కచేసుకొంటూ.

తాను చెప్పదలచుకొన్నది చెప్పి, ఆమెని ఆలోచనకి వదిలి వంటఇంటిలోకి వెళ్ళిపోయింది రంగమ్మ. అర గంటకి పైగా గోమతి మౌనంగా

అలాగే కూర్చొని, అటు తరువాత మెల్లగా నిద్రలోకి వెళ్లింది.

"అటువంటి బ్రతుకు నీకై ఆ పరాత్పరుడు నిర్ణయించలేదు.. ఆ మూడు ముళ్ళు పడిన నాడే వాడితో నీ జీవితం ముడిపడి పోయింది... అవిటివాడైనా అజ్ఞాన లేనివాడైనా వాడు నీ భర్త...' తండ్రి మాటలు ఆమె మనసులో కదిలాయి.

అవి ఐదుపదుల అనుభవంతో ఆమె చెప్పిన మాటలు. కాని అందుకు భిన్నమైనవి స్వప్నిల గోమతి గడచిన సాతికేళ్ళలో చూసింది. సినిమాహాళ్ల దగ్గర కలుసుకొన్న అరుణ, గోపాలం సాదరంగా పలకరించుకొని గౌరవంగా మాట్లాడుకోవడం, స్నేహితుల్లా వీడ్కోలు ఇచ్చుకోవడం ఆమె గమనించింది. ఒకానొక సమయంలో వారిద్దరూ భార్యాభర్తలు. ఆ విధానం బంధాన్ని కాని మనసుల్ని కట్టి ఉంచేటంత బలంలేక విడిపోయింది. ఈరోజు వారిమధ్య ఎటువంటి బాంధవ్యం లేదు. ఆమె, తనకై అటువంటి జీవితం ఆ పరాత్పరుడిచే నిర్ణయించబడిందని, గోపాలంతో సంతృప్తిలేని సంసారం చేస్తూ జీవితాంతం గడుపలేదు. అయినా సంఘంలో ఆమె పెద్దగా పొందిన అవమానం ఏమీలేదు. ఆమె తండ్రి ఆస్తి, ఆమె భర్త హోదా దానిని కప్పివేసేయి. ఏ కొద్దిమందో ఏదో అనుకొన్నా ఆమె పొందుతున్న తృప్తి ముందు అవి గుర్తించవలసినంత ముఖ్యమైనవి కావు.

ఆ "చపలమనస్క" గోమతి గదిలో కాలు పెట్టింది. గోవిందు చేతిలో పుస్తకం మూసి ఉంది. ఇంటి కప్పు వైపు దీక్షగా చూస్తున్నాడు. గోమతి రెండు, మూడు నిముషాలు అలాగే నిలచి అతడి ముఖంలోకి చూసింది. అతడు ఆమె వంకకి దృష్టి తిప్పలేదు. ఆమె మరికాస్త ముందుకి వెళ్లింది. "ఏమిటంత తీక్షణంగా చూస్తున్నారు గోవిందూ" అంది మంచం చివరగా కూర్చుంటూ.

ఆ దీపం చుట్టు తిరుగుతున్న పురుగుని చూస్తున్నాను. చాలా నిముషాల నుంచి అలాగే చుట్టు తిరుగుతూ జ్యోతిని అందుకోవాలని తాపత్రయ పడుతున్నది. ఎలక్ట్రిక్ బల్బుకి కొట్టుకొని దాని రెక్కలు ఒక్కొక్కటే రాలిపోతున్నాయి. అయినా అది తన ప్రయత్నం మానలేదు.

"ఆ జ్యోతి తనపాలిటి మృత్యువు అని తెలిసి ఉంటే అది దాని దగ్గరికి పోతుందా? అప్పటికీ తట్టుకోలేని ఆ ఆకర్షణకి లోనై అలాగే పడి కొట్టుకుంటుందా? అని ఆలోచిస్తున్నాను"

(సశేషం)

"మేలుకొండి - మిత్రులారా!"

- ప్రణవి

తెలుగువారి యింటిమీద
తీతువు కూస్తుంది!
వెలుగురేఖ మింటిలోన
మరుగున పడబోతూంది!!
మేలుకొండి - మిత్రులారా!
మేలుకొండి!
కూడిరండి మిత్రులారా!
కలిసి రండి!! ....
కోటి కోటి గళాలన్ని
ఒక్కటిగా యేకమై
వాదించిన తెలుగుగడ్డ
గొడ్డలి పాల్గాకమునుపే....
అమరజీవి శ్రీరాములు
ఆత్మార్పణ కావించి
సాధించిన విశాలాంధ్ర
విచ్ఛిన్నం కాకమునుపే....
చిటికెలో విష బీజం
చెట్టులా పెరిగింది!
కంటిలోని నీటిధార
నెత్తురుగా మారింది!....
నడివీధిన తోబుట్టువు
నగ్నమై పోయింది;

నగుబాటులపాలై
తెలుగుతల్లి రోపింది !....

వంటిమీది నూలుపోగు
మంటలలో కాలింది!
యెముకల్ని బూడిదై
నడియింట్లో మిగిలింది !

సాగిపోవు రైలుబళ్ళు
ఆగిపోతున్నాయి !
అన్నదమ్ములెళ్ళనీ్న
దోపిడౌతున్నాయి ....

తెలుగువారి కొంప నేడు
భాగాలై పోతూంది
భోగాల పంటనేడు
రోగాలకు లొంగుతూంది....

రోగాల రూపుమాపి
రాగాలు ప్రసాదించే
వైద్యుడైనవాడు నేడు
ఒక్కడైనా లేడా ? ....

అంతర్యుద్ధాలు వద్దు
అంధులమైపోవద్దు
మూడుపేర్లు మనకొద్దు
మూర్ఖులమైపోవద్దు ....

తెలుగువారమనండి
తెలుగుభాష మనదండి
తెలుగు రక్త మీదేహం
తెలుగువారిదీ దేశం ....



పొగమారిన హరికేన్ లాంతరు, వత్తి వుండి 'గుప్పు' 'గుప్పు' మంటూ, ఎప్పుడు ఆరిపోతుందో నన్న భయాన్ని కలిగిస్తోంది.

రత్నాలు ఆ లాంతర్ని కళ్ళారా చూస్తున్నా, దాని గురించి ఆలోచించే స్థితిలో లేదు. ఆమె మెదడు నిండా, తన భవిష్యత్తు గురించిన ఆలోచనలే!

రత్నాలు భర్త నారాయణ, నెల రోజుల క్రితం ఓ ట్రాక్టరు టైరు [illegible] చావుబ్రతుకుల మధ్య కొద్దిక్షణాలు కొట్టుకుని, శాశ్వతంగా కళ్ళు మూసేశాడు. అతని మరణానికి సానుభూతి తెలియజేస్తూ, [illegible] కారులు మూడు వేల రూపాయల కంపెన్సేషన్ మంజూరు చేశారు. అయితే ఆ పైకం ఇంకా ఆ అభాగ్యురాలికి అందకపోవడం చాలా చింతించవలసిన విషయమే.

రత్నాలు దంపతులు, పిల్లా, పాప నోచుకోని దురదృష్టవంతులు. నారాయణకి, అక్క చెల్లెళ్ళు గాని, అన్నదమ్ములు గాని, ఇంకే విధమైన ఆప్తబంధువులు గాని లేరు. అదే విధంగా రత్నాలుకి కూడాను. ఇంత వరకు వాళ్ళిద్దరూ ఒకరికొకరు అన్నట్టుగా, పరస్పరానురాగంతో బ్రతుకుతూ వచ్చారు. పాపం, ఇప్పుడు ఆ ఒక్క పట్టుకొమ్మ విరిగిపోయే సరికి, రత్నాలు నిరాధార అయిపోయింది. ఏకాకిగా జీవితాన్ని గడపాలిన గతి పట్టింది. తన ఒంటరి జీవితం [illegible],

ఆమెకి భవిష్యత్తు మరింత భయంకరంగా కనిపిం[illegible] ఒక్క ప్రశ్న ఆమెను ప్రతి క్షణం కలవర పరుస్తూ వస్తోంది.

ఆ కలవర [illegible] పుచ్చుతూ, ఆమెలో ఓ ఆలోచన తట్టింది. తనకి [illegible] చేత కందితే, ఏదో చిన్న [illegible] పెట్టుకుని, గౌరవప్రదంగా జీవించాలన్న నిశ్చయానికి వచ్చింది. అయితే, [illegible] ప్రావిడెంటు ఫండుగాని, ఏ [illegible] చేతిలో [illegible]. ఆమెలో విచారాన్ని [illegible] వచేసింది.

"నా అన్నవాళ్ళెవరూ లేకపోయినా, [illegible] కొన్నాళ్ళ [illegible] తన [illegible] వస్తున్న బ్రక్కింటి [illegible] తనకి ఆసరాగా భావించింది రత్నాలు. అతన్ని దైవస్వరూపులుగా గౌర

చెప్తూ వుండేది. ఆయన అందగా
డేం కాకపోయినా, యీ వరకు తను యేమ
యిపోయేదో, అప్పుడప్పుడూ తల
పోస్తూ వుండేది. తనకి రాజేశ్వరి
పైకం గురించి కూడా ఆయనే
స్వార్థరహితంగా ప్రయత్నిస్తూ వున్నాడు,
ఆమెని కృతజ్ఞతా భావంతో నింపి
వేసింది.

వైటు జోడు చప్పుడు వినిపించి, తలెత్తి చూసింది రత్నాలు. పరబ్రహ్మంగారు వస్తూ వున్నారు గమనించి, చప్పున లేచి నుంచుంది. సొగసుగా వున్న ఓ చిన్న బల్లను ముందుకు జరిపి, చీర చెంగుతో శుభ్రంగా తుడిచింది.

"రండి బాబుగారూ! కూర్చోండి" అంది వినయంగా.

పరబ్రహ్మం కూర్చున్నాడు.

"ఎప్పుడూ అలా దిగులుగా కూర్చుంటావేమమ్మా?" అన్నాడు.

"నా బతుకు, అంతే రాసిపెట్టి వుంది బాబూ!" గద్గద స్వరంతో అంది రత్నాలు.

"అదే, అదేం మాట చెప్పడమ్మా! అలా యెప్పుడూ దిగులుగా వుండ కూడదు. మాత్రం, బ్రతుకు బాగు పడిపోదా చెప్పు? వీడితో పి చ్చి... ఆ యిప్పుడు లాభం దేనికి అంటే, అదే పనిగ అమరికం ఆఫీసుల్లో తిరిగి, చెప్పులు అరగగొట్టు కున్నా, యిన్నాళ్ళకి ఆ పైకం సి మ్మిత్తు చెప్పి యేర్పాటు చేయగలి గాను. ఈ విషయం నా కెంతో తృప్తిని కలిగిస్తోంది. రేపోసారి ఆఫీసుకు వస్తే, నీకా పైకం ముట్టుతుంది" వుత్సాహంగా చెప్పాడు పరబ్రహ్మం.

రత్నాలు మొహంలో, సంతోషం ఓ కొత్త వెలుగును తెచ్చి పెట్టింది. చేతిలో పైకం పడితే, ఒక విధమైన గుండె నిబ్బరం యేర్పడుతుందని, తన భవిష్యత్తుకి ఓ రూపాన్ని దిద్దుకొనే అవకాశం కలుగుతుందని మురిసిపోయింది. కళ్ళల్లో ఆనంద బాష్పాలు మెరుస్తున్నాయి.

"ఏదో బాబూ, మీరు వుండబట్టి నా అనేవాళ్ళెవ్వరూ లేని లోటు నాకు తీరింది. కంటికి రెప్పలా తండ్రిలా, కష్టకాలంలో నన్ను ఆదుకున్నారు. మీకెటువంటి ప్రయోజనం చేకూర్చలేని నాకు సాయం చేశారు. మీ ఋణం యెలా తీర్చుకోగలనో, యేమిటో..." కృతజ్ఞతతో అంది.

పరబ్రహ్మం నల్లని పెదవులు మెల్లగా కదిలి, చిన్న మంద హాసాన్ని చిందించాయి. అతనికి కృతజ్ఞతలు చెప్పుకునే వాళ్ళు చాలా మంది వున్నారు. వారిలో రత్నాలు ఒకామె. వాళ్ళందర్నీ తలుచుకుంటే గానే మోహం, ఆ మందహాసం.

"ఆ! దానికేముంది లే రత్నాలూ! మానవత్వం వున్నాక, ఒకరి కొకరు సాయం చేసుకోకపోతే యెల్లా? ఆ సహకార బుద్ధి లేనివ్యక్తి సంఘంలో వుండడానికి అనర్హుడం



కాదు. నిజం చెప్పాలంటే, ఇదంతా ఆ పరమేశ్వరి విలాసమే గదా! కష్ట దశలో వున్నవారిని ఆదుకుంటుంది, ఆ పరమేశ్వరుడే యెవర్నో ఒకర్ని, వినియోగిస్తాడు. సహాకారాన్ని అందించేవారూ, పొందినవారూ, కేవలం నిమిత్త మాత్రులే. ఇక కృతజ్ఞత తెల్పుకోవడం (అంటారా), అది తా పరిస్థితుల్ని బట్టి ఆ భగవంతుడికే చెప్పుకోవాలి. సరే, నేను వెళ్ళొస్తాను. రేపు పదింటికి తయారుగా వుండు. మా నౌకరు వస్తాడు, వాడితో

కలిసి అనేకమార్లేచ్చాయ్" అంటూ చెప్పాడు వరబ్రహ్మం.

అతను వేలకొలది కష్టదశలో వున్న వాళ్ళని ఆదుకోవడానికే జన్మించినట్లు భావించింది రత్నాలు.

"అయినా గానీ బాబూ! అంతమంది వచ్చే [illegible] అంతట్లో [illegible] చాలా రోజుల తర్వాత కొద్దిగా ఉత్సాహం ఆమెలో మొలకెత్తింది.

వరబ్రహ్మం హుందాగా నడిచి పోయాడు.

చేసుకున్న నైకంతో, తన భవిష్యత్తును ఊహించేసుకుంటూ, ఆలోచనల [illegible] వీధిలో పయనించసాగింది రత్నాలు. [illegible] లాంతరు మరీ పొగబారిపోతోంది. అయినా, ఆమె పట్టించుకోలేదు.

◆ * ◆

వరబ్రహ్మంగారు చెప్పింది వేద వాక్యంగా [illegible] సరిగ్గా పది గంటలకు తయారయ్యే వుంది రత్నాలు. వరబ్రహ్మం [illegible] నోటు [illegible] పది గంటల [illegible] ముందుగానే వచ్చాడు. రత్నాలు మది ఎంతో సంతోషించింది. వరబ్రహ్మంగారు తన కోసం యెన్ని శ్రమలు తీసుకుంటున్నారో... అనుకుంటూ మనస్సులోనే అభినందించుకుంది.

కంపెనీవారి మూడువేల రూపాయలు: ప్రెసిడెంట్ వంద వదలారు వందలూ, ఆమెకి ముట్టాయి. అంత డబ్బు ఒక్కసారి చూసే సరికి, ఆమె కళ్ళు జిగేల్ మన్నాయి. ఆ పైకమంతా తన దగ్గర పెట్టుకుని, యింటికి [illegible] శే ముప్పు కాదేమోనన్న భీతి కలిగిందామెకి. తన భయాన్ని ఆమె వ్యక్తం చేయబోతూ వుండగానే వరబ్రహ్మమే అంటున్నాడు.

"[illegible] అంత డబ్బు దగ్గర పెట్టుకుని, యింటికి వెళ్ళగలవా? రోజులు చూస్తే, యేం బావులేవు" అన్నాడు. అభిమానం వుట్టిపడుతూ వుంది.

ఆయన యెంత సహృదయులు? తన బాధ్యత తీరిపోయింది కదా అని వూరుకోలేదు. యెంతగా యెదుటి వారి మంచి కోరే వ్యక్తులు, యెంత మంది వుంటారీ ప్రపంచంలో?... అన్న భావన రత్నాలులో మరింత కృతజ్ఞతా భావాన్ని పెంపొందించింది.

"అవును, నాకూ భయంగా వుంది బాబుగారూ: మీ దగ్గరే ఈ డబ్బు వుంచండి. యింటి దగ్గర యిచ్చేద్దురు గాని..." అంటూ, అంత మొత్తాన్ని వరబ్రహ్మంకి అందించింది.

"సరే: ఇంతా చేసినవాణ్ణి, యీ భారాన్ని మొయ్యలేకపోతానా? నువ్వు వెళ్ళవుతే. డబ్బుతో యింటికి తీసుకొచ్చి యిస్తాను" అంటూ ఆ పైకాన్ని లాల్చీ జేబుల్లో పెట్టేశాడు వరబ్రహ్మం.

రత్నాలు నిశ్చింతగా, నిర్భయంగా ఆ కొరడా వెంట యింటివేపు దారి తీసింది.

పన్నెండు గంటలు దాటింది. గాలి స్తంభించిపోయినట్టుగ, ఆకులు కూడా అల్లాడ్డంలేదు. ప్రపంచంలో జరుగుతున్న అన్యాయాలన్నింటినీ, అక్రమాల్నీ, కళ్ళారా చూస్తున్నా యేమీ చెయ్యలేకపోతున్నందుకు గామోను, సూర్యుడు కోపంతో కళ్ళెఱ్ఱజేసి చూస్తున్నాడు. ఆ ఎండలోనూ వచ్చాడు పరబ్రహ్మం.

అప్పుడే శాస్త్రంత యెంగిలిపడి కూచుంది. రత్నాలు పరబ్రహ్మం గార్ని చూడగానే, సగౌరవంగా లేచి నుంచుంది. బల్ల వాల్తు ముందుకు వేసి, చీర చెంగుతో శుభ్రం చేసింది. పరబ్రహ్మం, కూచున్నాడు. శ్రమ తీసుకుని, యెండలో వచ్చినందుకు సాక్ష్యంగా మొహం స్వేదబిందువులతో నిండిపోయింది. పై వుత్తరీయంతో మొహాన్ని ఒకసారి ఒత్తుకున్నాడు. లాల్చీ జేబులోకి చేతిని పోనిచ్చాడు.

రత్నాలు దృష్టి, అతని చేతికే వుంది. జేబులోంచి పైకొచ్చే తీస్తాడేమోననుకుంది. కాని ఆయన చేతిని మాత్రం పైకెత్తాడు. ఏదో కాని ముక్క తెల్ల కాగితం. అదేమిటో అర్థంకాలేదు.

ఉపన్యాసం ప్రారంభించే ముందు రాజకీయ నాయకుడు గొంతు సవరించుకున్నట్టుగా, ఒకసారి గొంతు సవరించుకున్నాడు పరబ్రహ్మం.

● నాన్నా చెట్లు గాలిలో ఎగరగలవా ?

తెలియదు.

సూర్యుడు తూర్పున ఎందుకు అస్తమించడు ?

తెలీదు.

సముద్రంలో కెరటాలు ఎందుకొస్తాయి ?


తెలియదు.

కొడుకు ఏదో అడగబోయి ఊరుకోవటం చూసిన తండ్రి "ఏమిట్రా ఆలోచిస్తున్నావ్ ? సందేహమెందుకు ? తెలీనివి అడిగి తెలుసుకోవాలి.

—రావ్, విశాఖ

"చూడమ్మా రత్నాలూ, నీతో చాలా రోజుల్నించి ఓ విషయాన్ని చెప్పాలను కుంటూనే, నీ పరిస్థితికి [illegible]; చెప్పకాడిని [illegible] చెప్పలేకపోయాను. నారాయణ బ్రతుకున్నరోజుల్లో అతడికి సహాయం చేయగలిగే వ్యక్తి ఒక్కడూ అగుపించలేదు. అప్పుడప్పుడూ [illegible] [illegible] సమ్మాడు. నన్ను దేవునితో సమానంగా భావించేవాడు. అతనంటే నాకూ అభిమానం వుండేది. నామీద భూ[illegible] వుండేది. అతడు యెప్పుడు యే అవసరంలో వున్నా, [illegible] వచ్చేవాడు. [illegible] [illegible] మనిషి, మరో మనిషి [illegible]గలిగిన సహాయం యేముంటుంది గనుక? కష్టదశలో ఆదుకోవడమే! అదే మానవత్వం. ఆ మానవత్వమే నాలో లేకపోతే, నారాయణకు అప్పుడప్పుడూ అప్పుగా, మూడువేల వరకూ యిచ్చి వుండేవాణ్ణి కాదేమో. ఇంత డబ్బు యేం చూసి [illegible]? మంచితనం [illegible]. ఎంతుకయినా మంచిది ఓ నోటు రాసివ్వవోయ్ అంటే కాదనకుండా చిరునవ్వుతో యీ నోటు రాసిచ్చాడు [illegible] చచ్చిపోయి [illegible] వున్నాడో గాని, [illegible] సాక్షి సంతకం పెట్టాడు. ఇవన్నీ కేవలం ఓ పద్ధతిని అనుసరించాలనే వుద్దేశంతో చేసాను, నారాయణ మీద నమ్మకం లేకపోవడం వల్ల కాదు. నేను యిట్లాంటి మాటలు [illegible], [illegible] యీ కాగితాలు [illegible] [illegible] అంటూ కాగితాలు [illegible]

[illegible] రత్నాలుకి [illegible] గింది. ఆ నోటు తను చూసి [illegible] యేం చేస్తుంది? తనకేం [illegible]మవుతుంది గనుక? అయినా, పరబ్రహ్మం లాంటి పరోపకార బుద్ధిగల మనిషి, అర్థం కాబోదని, యెలా అనుకోగలదు? మొదట్నుంచీ తనకి సహాకరిస్తున్న మనిషి, తమని మోసగిస్తున్నాడేమోనన్న సందేహాన్ని యెలా తెచ్చుకోగలదు? [illegible]కి మోసం యిందులో యేముంటది? భర్త సంతకంతో నోటు [illegible] [illegible] అంటున్నా, పరబ్రహ్మంగారు, దైవ స్వరూపులు. అతని [illegible] యెప్పుడూ మంచినే కోరుతుంది. అన్యాయమన్న పదం అతనికి తెలీదు. అట్లాంటి పరబ్రహ్మంగారు చెప్పింది నమ్మకపోవడం మరీ అన్యాయం... అనుకుంది రత్నాలు. ఆ నోటు విషయం తనకేం తెలీదనంటే, ఘోర పాపం తనని చుట్టుకుంటుందనుకుం[illegible]



అప్రయత్నంగా ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి.

"నేను మాత్రం చెప్పవల్సిందేముందీ బాబుగారూ. మొదట్నుంచీ మమ్మల్ని ఆదుకుంటున్నారు మీరు. ఆ సంగతి, నాకు మాత్రం తెలీదు గనుకనా? అటువంటి మిమ్మల్ని అన్యాయం చేస్తానా చెప్పండి? వుపకారం చేసేవారికి, అపకారాన్ని తలపెడతానా? అలా యెప్పుడూ జరగదు బాబూ" అంది.

"కావాలంటే, యీ నోటు, ఎవరికయినా చూపించవచ్చునమ్మా నీ యిష్టం. నేను అత్యంతరం చెప్పనమ్మా," అన్నాడు పరబ్ర...

"ఎంతమాట అన్నారు బాబూ? మీ మాటలపై నమ్మకాన్ని పోగొట్టుకోవల్సిన పరిస్థితి దేవుడు రానీయడు బాబూ! మీ మీద, మీ ... మీద, నా కెప్పుడూ విశ్వాసమూ, నమ్మకమూ, వుంటాయి ... ల్సిన పైకాన్ని మీరు క్షేమంగా ... బాబూ!" అంది రత్నాలు.

"బలవంతంగా డబ్బు తీసుకుంటున్నానని గాని, మొగ... వదేస్తున్నానని గాని, భావించకమ్మా."

"అదేమిటి బాబూ, అలా అంటారు! మనిషంటే ఆలోచన లేనివాళ్ళా. మా డబ్బు మీకివ్వడానికి బలవంత పెట్టింది చెప్పండి."

"ఈ సమయంలో, నేను చేయగలిగిన సహాయం ఒక్కటేనమ్మా! మీరు యోగ్యులైనవారు గాబట్టి, నిరాశ్రయులు గాబట్టి, మీ శేష జీవితమంతా గడవాలి గాబట్టి, అప్పట్నించి దానికి వడ్డీ వడ్డీ, నుడికట్టు వెయ్యి రూపాయల వరకూ అయ్యిందనుకో - దాన్ని మీకిచ్చుకుంటున్నాను. డబ్బుకి యెంత విలువున్నా, మానవత్వపు విలువెన్ని మెచ్చినాయోయి, నిన్ను మీ దారిగా చెయ్యడానికి నా మనస్సు అంగీకరించడం లేదమ్మా! అందుకనే ఆ వడ్డీ లెక్క కట్టి తీసుకోలేదు. మీ కుటుంబం మీద నాకు వుండే అభిమానానికి చిహ్నంగా, యీ మాత్రం సహాయమైనా చెయ్యకుండా వుండలేను." అన్నాడు పరబ్రహ్మం. అంతటి విశాల హృదయుడూ, మానవత్వం గల మనిషీ వుండడూ, సృష్టిలో మరెక్కడా లేడు చెబుతున్నట్టుగా.

"మీ ఋణాన్ని, యీ జన్మలో తీర్చుకోలేము బాబూ!" అని మాత్రం అనగలిగింది, రత్నాలు కృతజ్ఞతను చూపుతూ . అయిన ఆ వడ్డీ కూడా తీసుకోదలిస్తే తనగతి ఏమయ్యేం కావాలి? అన్న భావం మెదిలి, ఆపుకోలేనట్టుగల గౌరవ భావం పెల్లుబికయ్యింది.

"ఇంక, యీ నోటు యెందుకు?" అంటూ చేతిలోవున్న కాగితాన్ని ముక్కలు ముక్కలుగా చించి, పక్క వున్న మురుగు కాలవలోకి విసిరేశాడు, పరబ్రహ్మం.

"కాంపెన్సేషన్ రూపంలో వచ్చిన మూడు వేల రూపాయలూ, నేను తీసుకున్నట్టే నమ్మా. ఇదిగో ప్రావిడెంటు ఫండు బాపతు వచ్చిన పైకం పదహారు వందలూను" అంటూ మరో జేబులోంచి నోట్లకట్ట తీసి అందించాడు. "లెక్కపెట్టుకో."

"మళ్ళీ అలాగే అంటారేమిటి బాబూ. మీ మీద నమ్మకం లేదు గనకనా? పైకాన్ని అందుకుంటూ అంది రత్నాలు.

"ఈ పైకాన్ని, నీ ప్రాణంతో సమానంగా కాపాడుకోవాలి సుమా! ఏదో చిన్న వ్యాపారం పెట్టుకుని, శేష జీవితాన్ని గడపడానికి ప్రయత్నించు. రోజులు మన జీవితాల్ని ఎప్పుడూ నమ్మకు, ఇంతకంటే ఏమి చెప్పగలను చెప్పు అమ్మా, వెళ్ళొస్తా" లేచాడు పరబ్రహ్మం.

"మంచి బాబూ" కృతజ్ఞతా భావంతో, రెండు చేతులూ జోడించింది, రత్నాలు.

పరబ్రహ్మం, మందహాసం చేస్తుంటూ వెళ్ళిపోయాడు. అతను చించి పారేసిన కాగితం ముక్కల్లో రెండు ముక్కలు కాలవగట్టుపైనే వుండిపోయి, అతనికేసి చూస్తూ

నవ్వేతున్నట్టుగా కదిలాయి గాలికి. అతను మాత్రం అదేం పట్టించుకోకుండా, ముందుకు సాగిపోయాడు.

భవిష్యత్తును గురించి, యెన్నో ఆశలు పెంచుకున్న రత్నాలు, చేతిలో వెక్కిరిస్తోన్న దబ్బు చూసి, కృంగిపోయింది. ఆమె హృదయం నిస్పృహాతో ముడుచుకుపోయింది. తను వూహించింది. యేమిటి? ఇప్పుడు నిజంగా జరిగిందేమిటి?... భవిష్యత్తు తల్చుకుంటేనే ఆమెకి భయం వేసింది. బలవంగా ఒక నిట్టూర్పు విడిచి, చెమ్మగిల్లిన కళ్ళు చీర కొంగుతో తుడుచుకుని, ఆ పైకాన్ని పెట్లో పెట్టేసింది.

ఆ రోజునించీ, పరబ్రహ్మం ఆ యింటి గడప తొక్కలేదు. ఆ అవసరం అతనికి కనిపించలేదేమో మరి!

పాపం, రత్నాలుకి యేం తెలుసు. పరబ్రహ్మం తనకి అన్యాయం చేశాడని? ఆమెకేం తెలుసు-కోర్టుని విషయాల్ని, తన తరఫున వాదించాడని? ఆమెకేం తెలుసు - ధనాశాపీడితుడైన పరబ్రహ్మం, నమ్మిన తనని ద్రోహం చేసి, ఆ నోటుని బనాయించాడని? ఆమెకేం తెలుసు - అతని అన్యాయానికి బలియై తను మూడు వేల రూపాయల నష్టపోయిందని?

ఆమెకి తెలిసిందంతా, ఒక్కటే! పరబ్రహ్మం, పరమ పవిత్రుడని, దైవస్వరూపుడని, మానవత్వంగల ఒక మనిషని; అందుకే అతన్ని గుడ్డిగా గౌరవించింది ... నమ్మింది. కాని నమ్మిన వాళ్ళను మోసం చెయ్యడం పంచిగా మనిషిగొంతులు కోయ్యడం పరబ్రహ్మానికి పరిపాటేనని ఆమెకి తెలీదు. ఆమెకా అర్థమైన తప్ప ఒంతన లేకనే, మోసపోయింది. ఆమె మంచితనమే ఆమెను వంచించింది. పాపం!

* * *

సంవత్సరం తిరక్కముందే యెవరో అన్నారు రత్నాలు పొరుగూరులో అడుక్కుతింటుందని. ఆ విషయం పరబ్రహ్మం చెవిన పడింది. అయితేనేం - అతను అంతగా బాధపడలేదు. ప్రతి చిన్న విషయానికి బాధపడేటంతటి చిన్న హృదయం కాదు తనది. ఆ కల్లని పెదాలు మాత్రం వికృతంగా ఓ పొడిచవ్వు నవ్వుకొన్నాయి. ఒకడు నాశనమైతే గాని మరొకరు బాగుపడరు. ఇది పరబ్రహ్మం నమ్మిన్న సూత్రాల్లో ఒకటి. రత్నాలు, అడుక్కుంటేం తనకేం? తన ఖాతాకు అకౌంటు మరో మూడు వేలు పెరిగింది... అనుకొని, తృప్తిగా నవ్వుకున్నాడా మానవుడు.

రత్నాలు మాత్రం యిప్పటికీ నిజం తెలుసుకోలేదు. ఇంకా ఓ వాన్ని గుర్తించలేదు పాదను ఎప్పుడో, ఎక్కడో యెవ్వరికీ తెలీకుండా అనామకురాలిగా కన్నుమూస్తుంది. ఎవరికి కావాలి?

●రవి

జ్యోతి ఉగాది

సినిమా పాటల పోటీ

రూ 350-00 ల విలువచేయు

బహుమతులను గెలవండి !

ప్రవేశ రుసుములేదు !   అతిసులభము !

మీ అభిప్రాయాలు నిర్మాతల దృష్టిలోకి తీసుకురావటానికి మంచి అవకాశం

1. శ్రీ ప్రొడక్షన్స్ వారి — "ఆస్తులు-అంతస్థులు"
2. గోపాలకృష్ణా ప్రొడక్షన్స్ వారి — 'కథానాయకుడు'
3. శాంతి పిక్చర్స్ వారి — 'మహాబలుడు'
4. హి హా ఫి న్ వా — 'సప్తస్వరాలు'

మూడే నిబంధనలు

1. పాటలను ప్రత్యేకంగా గమనిస్తూ పై చిత్రాలను చూడండి. సంగీత, సాహిత్య, సన్నివేశాల దృష్ట్యా పాటలు ఉత్తమంగా

ప్రదర్శింపచేసే ఒక చిత్రాన్ని యెన్నుకోవలెను. ఆ ఒక్క చిత్రంలో అత్యుత్తమమనిపించే ఒక పాట గురించి, మీ కెందుకు నచ్చిందో వివరణంగా 15 పంక్తులకు మించకుండా వ్రాయండి

2. అదే చిత్రంలో మీకు నచ్చని పాటయేదో కూడ ఆ కాగితంపైనే వ్రాయండి. దీనికి కారణాలు వ్రాయనవసరం

3. కాగితానికి ఒక వైపునే వ్రాయండి. దిగువ మీ పేరు పూర్తి విలాసం వ్రాయండి.

* పై వాటిలో యే ఒక్క నిబంధనా యే మాత్రం అతిక్రమించకూడదు,

* సంపాదకునిదే తుది నిర్ణయం.

* మార్చి నెలాఖరులోగా మీ సమాధాన పత్రాలు 'జ్యోతి' కార్యాలయం చేరాలి. కవరుపై "జ్యోతి పాటల పోటీ" అని వ్రాయాలి.

* ఏ కారణం చేతనైనా మార్చి 20 తేదీ లోగా పై చిత్రాలలో ఏదయినా విడుదల కాకపోతే ఆ చిత్రం గురించి పోటీ పై నెలకు వాయిదా వేయబడుతుంది. మిగిలినదంతా మామూలే.

ఎనిమిది బహుమతులు

ఒక్కో చిత్రం గురించి వ్రాసిన వాటిలో ఉత్తమమైనవి రెండింటికి (మొత్తం ఎనిమిది) బహుమతులు తలా ఆరు పాటలకు పైగా నిలువగల గ్రామఫోన్ రికార్డులు, శ్రుతికి, మతికి ఆహ్లాదం కలిగించేవి. వీటి ఎన్నిక సుప్రసిద్ధ చిత్రసంగీత వ్యాఖ్యాత శ్రీ వి. ఎ. కె. రంగారావు చేస్తారు.

సినిమా రానున్న చిత్రాలు

● కన్నుల పండుగలో
కలికాలం కన్నీరా?

మీనాక్షి (కె. ఆర్. విజయ) గారవ కుటుంబంలో పుట్టి పెరిగింది. విధి వక్రించి ఆ కుటుంబ పరిస్థితి తలక్రిందులయింది. మారిపోయే తక్కువ గాలివాయు వడిందో పుట్టి ఆమె మనసు కంటి మీనాక్షిని గ్రుడ్డిదాన్ని చేసింది.

తనని బతుకు జీవితమే అంధకారమైన మీనాక్షి పినతండ్రి (కలుగాడితో ...) ఎటువంటి కేసినా పిన తల్లి (సూర్యకాంతం) కష్టనష్టాలు ... గడుపుతోంది. ... ఒకానొక సందర్భంలో ... పోలీస్ ఇన్స్పెక్టర్ (శోభన్‌బాబు) అదరాభి మానాలు ఉన్నాయి ఆ అదరాభిమానాలు ప్రేమగా మారతాయి.

● ప్రేమకు ఫలితమేమిటి? గ్రుడ్డి మీనాక్షి జీవిత వలయాలు వక్రించాయా? ఆ వక్రించిన పరిస్థితుల్లో ఆమెను నీడలా వెన్నంటి అనుకుని ఆమె జీవిత కుసుమం వాడిపోనివ్వకుండా చూసిన భాగ్యశాలి ఎవరు?

పై ప్రశ్నలకు సమాధానం



"కదలడు - వదలడు"లో
విజయలలిత



"కన్నుల పండుగ" చిత్రంలో శోభన్‌బాబు, కె. ఆర్. విజయ

ప్రఖ్యాత [illegible] రంగా సమర్పించు [illegible] ప్రొడక్షన్స్ వారి "కన్నుల పండుగ" ఇవ్వగలరు.

● బంగారు కుటుంబం

షూటింగు ప్రారంభోత్సవం

శ్రీ [illegible] మూవీస్ వారి "బంగారు కుటుంబం" చిత్రం షూటింగు ప్రారంభోత్సవ 1-2-69 తేదీన వాహినీ స్టుడియోస్‌లో మిస్టర్ రంగా వేయించిన సెట్ మీద జరిగింది. అంజలీ దేవి, సుమిత్ర తొలిషాట్‌లో పాల్గొన్నారు. వాహినీ స్టుడియోస్ అధిపతి శ్రీ నాగిరెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. అపరాజిత డిస్ట్రిబ్యూటర్ శ్రీ గంగా[illegible] క్లాప్ కొట్టారు. ప్రారంభోత్సవ సభ సినీపత్రిక ప్రతినిధులు ప్రముఖులు [illegible] విచ్చేశారు.

● కదలడు - వదలడు

శ్రీ [illegible] వారి ప్రథమ చిత్రం "కదలడు - వదలడు" శ్రీ బి. విఠలాచార్య [illegible] దర్శకత్వంలో వాయువేగంతో [illegible] తయారవుతోంది. ఇప్పటి 10 రీళ్ళు పూర్తి అయింది. 4 [illegible] రికార్డింగ్ చేశారు ఇందులో ఎన్. టి. రామారావు, రా[illegible]కృష్ణ, మి[illegible] [illegible], స[illegible]మల, స[illegible]రాయుడు,


రోజారాను, ధూళిపాళ, బాలకృష్ణ, రమణ్, మోతుకూరి సత్యం, జయలలిత, విజయలలిత, రమాదేవి, రాజేశ్వరి ప్రభృతులు నటిస్తున్నారు. రచన: పినిశెట్టి, సంగీతం: టి. వి. రాజు, కెమెరా: వేణు, నిర్మాతలు: శ్రీ ఉదరవల్లి సీతారామస్వామి, శ్రీ గుత్తా సుబ్బారావు స్టూడియో: వాహిని.

● విచిత్ర కుటుంబం


శ్రీ రాజ్ ఆర్ట్ ఫిలిమ్స్ వారు తమ తొలి చిత్రానికిగాను పై పేరును స్థిరీకరించారు. ఎన్. టి. రామారావు, సావిత్రి, కృష్ణ, విజయనిర్మల, నాగభూషణం, రాజబాబు, శోభన్ బాబు, షీలా, మోహనకుమారి మొదలగు ప్రముఖ తారాగణం నటిస్తున్న యీ చిత్రానికి దర్శకత్వం కె. ఎస్. ప్రకాశరావు. సంభాషణలు భమిడిపాటి, సంగీతం టి. వి. రాజు, నిర్మాత వి. కె. పి. సుంకవల్లి

● దిగ్విజయా ఫిలిమ్స్

ఫిబ్రవరి ప్రకటన తారీఖు నుంచి 11 తారీఖు వరకు వాహిని స్టూడి



"బలే అబ్బాయిలు" చిత్రంలో కె. ఆర్. విజయ, కృష్ణ



మూగనోములో నాగేశ్వరరావు, జమున

తో లో అభిరామంగా జరిగిన దిగ్విజయావారి నిర్మిత సాంఘిక చిత్రంలో హరనాధ్, వన్మశ్రీ, నాగేశ్వరరావు, రామకృష్ణ, వి. కె. ఎ. వి., రావి కొండలరావు, విజయనిర్మల, రమాప్రభ, ... మొదలగువారు నటిస్తున్నారు.

శ్రీ శోభనాద్రిరావు దర్శకత్వం వహించే యీ చిత్రానికి నిర్మాతలు శ్రీయుతులు కె. జయశేఖర్, జి. వి. కృష్ణయ్య గారలు.

విడుదల – రాశీల ఫిలిన్స్

● తెలుగు ప్రేక్షకులకు మదర్ ఇండియా

దాదాపు ఒకటిన్నర దశాబ్దం క్రితం కీర్తిశేషులు శ్రీ మెహబూబ్ ఖాన్ నిర్మించిన 'మదర్ ఇండియా' చిత్రం భారతదేశంలోనే గాక, కొన్ని ప్రపంచదేశాలలో కూడా విశేషమైన కీర్తిని మన్ననను పొందినది. తల్లి బిడ్డల అనురాగాన్ని ఈ చిత్రంలో ఒక మహోన్నతమైన రీతిలో విశద పరచటమేగాక, ప్రతి తల్లికి దేశం పట్ల, తన సంతానం పట్లగల పవిత్రమైన బాధ్యతను కూడా సోదాహరణంగా నిరూపించటం జరిగింది. అటువంటి మహత్తరమైన చిత్రాన్ని యీనాడు యువనిర్మాతలైన శ్రీ ఎస్. శేషగిరిరావు, శ్రీ హరిబాబు గారలు తెలుగులో బాబు పిక్చర్స్ బ్యానర్ పేరిట పునర్నిర్మాణం చేస్తున్నారు.

'మదర్ ఇండియా' చిత్రాన్ని

పుష్కలమైనట్టు యథాతథంగా చిత్రించాలని నిర్మాతల అభిప్రాయం. ఏ చిన్న పొరపాటు చేసినా, అది శ్రీ మెహబూబ్ ఖాన్ కృషికి తీరని తలవంపులు అవుతుంది. అందువల్ల చేతులారా [illegible] అన్నారు నిర్మాతల్లో [illegible] యిన శేషగిరిరావు. [illegible] చిత్రం [illegible] కాగలదని [illegible] అన్నారు.


శ్రీమతి జమున మాతృమూర్తిగా నటించే యీ చిత్రంలో ఆమెకున్న [illegible] బిడ్డలుగా శోభన్ బాబు, కృష్ణంరాజు నటిస్తున్నారు. ఇతర పాత్రధారులు: జగ్గయ్య, నాగభూషణం, సూర్యకాంతం, అల్లు రామలింగయ్య, రమాప్రభ, [illegible] నిర్మల ప్రభృతులు. ఈ చిత్రం ద్వారా ఒక అంశాల కొత్తదనం వెండితెరకు పరిచయం కాగలదు.

విడుదల [illegible] ఫిలిమ్స్.

● చిత్రకల్పనవారి చిత్రంలో శ్రీ అక్కినేని నూతన పోకడలు

చిత్రకల్పన వారు [illegible] గోదావరి [illegible] చిత్రీకరించారు.

ఈ చిత్రంలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు [illegible], యువకుడు [illegible] ముఖ్యపాత్రలను నూతన పోకడలతో పోషిస్తున్నారు. తను [illegible] గడుగ్గాయి [illegible] వేషంలో [illegible] నడుపుతూ గోపి (అక్కినేని నాగేశ్వరరావు) [illegible] వ్యక్తి.



బంగారు పంజరంలో పుష్పవల్లి, శోభన్ బాబు, రా కొండలరావు, వాణిశ్రీ. జూ [illegible]



ఉన్న వేళ సందర్భంగా అహోరాత్రి శ్రామిక...

"హవ్వారే అవ్వా ... హైలెస్సో
అ... హ్హా...
ఓవి యవ్వారమూ కా హైలెస్సో"

పాటను నాగేశ్వరరావు, విజయనిర్మలపై చిత్రీకరించారు.

గుమ్మడికాయ లమ్ముకొంటున్న తల్లిపడుతున్నట్లై అలవాటు ప్రకారం తను వేసిన పెద్ద మనిషి (నాగభూషణం)కి పూజారి వేషంలో గోపి (నాగేశ్వరరావు) బుద్ధిచెప్పిన సన్నివేశాన్ని వర్షపు రాత్రిలో చిత్రీకరించారు.

నటవర్గం :- నాగేశ్వరరావు, నాగభూషణం, కృష్ణంరాజు, అల్లు రామలింగయ్య, కె.వి. బ్రహ్మాజీ, విజయనిర్మల, సంధ్యారాణి, మార్కండేయులు, కాంతకుమారి, [illegible] మొదలగువారు.

సాంకేతికవర్గం: రచన, మాటలు - ముళ్ళపూడి వెంకటరమణ, పాటలు - ఆరుద్ర, సంగీతం - కె. వి. మహదేవన్, ఛాయ - వెంకటరత్నం, నృత్యం - తంగప్ప, కళ - [illegible] వి. సుబ్బారావు, దర్శకత్వం - బాపు, నిర్మాత - ఎన్. ఎస్. మూర్తి, విడుదల లక్ష్మీ ఫిలింస్.

● భలే అబ్బాయిలు


శ్రీ జేకే కంబైన్స్‌వారు నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికి దాదాపు 12 రీళ్ళు పూర్తయింది.

నటవర్గం - కృష్ణ, కృష్ణంరాజు, రామ్మోహన్, గుమ్మడి, రేలంగి, సత్యనారాయణ, ధూళిపాళ, అల్లు రామలింగయ్య, కె. ఆర్. విజయ, గీతాంజలి, పండరీబాయి.

సాంకేతికవర్గం-మాటలు వి. శెట్టి, పాటలు - దాశరథి, కొసరాజు, డా. సి. నారాయణరెడ్డి, కె. రా- చక్రబాబు, సంగీతం - ఘంటసాల, ఛాయ - [illegible] గోపాలరావు, సహకార దర్శకుడు - దయాసాగర్, నిర్మాత - కొట్టు సుబ్బారావు, దర్శకత్వం - పి. కేటి, విడుదల-జోతి పిక్చర్స్.

● సరికొత్త పంథాలో, భారీ తారాగణంతో డి. వి. యస్. ప్రొడక్షన్స్ గండికోట రహస్యం


జానపద చిత్ర నిర్మాణానికి ఒక పద్ధతిని చేకూరుస్తూ, సరికొత్త పంథాలో ఒక మహోన్నతమైన జానపద చిత్ర నిర్మాణాన్ని శరవేగంతో కొనసాగిస్తున్న డి.వి.యస్. ప్రొడక్షన్స్‌వారి తమ ఈ చిత్రానికి "గండికోట రహస్యం" అని పేరు పెట్టారు. భారీతారాగణంతో, ప్రత్యేకించి ఆంధ్రప్రేక్షకుల ప్రియతమ నటులు శ్రీ ఎన్. టి. రామారావు ద్విపాత్రాభినయంతో అనేకమైన అందచందాలను వృధుమనోహరంగా సంతరించుకొంటున్న ఈ చిత్రం



"కన్నుల పండుగ" చిత్రంలో శోభన్‌బాబు, కె. ఆర్. విజయ

★

మూ గ ము నో లో నాగేశ్వరరావు, జమున



యింత వరకు ఎదిరిస్తు [illegible] తయారైంది.

శ్రీ ఎన్. టి. రామారావుతో పాటు ఈ చిత్రంలో యువతరం పాలిట మన్మథ మోహన తార జయలలిత, [illegible] దేవిక, రాజనాల, రాజబాబు, మిక్కిలినేని, ప్రభాకర రెడ్డి, అల్లు రామలింగయ్య, త్యాగరాజు, రావి కొండలరావు, హేమలత, రమాప్రభ ప్రభృతులు ముఖ్య భూమికలు ధరిస్తున్నారు.

● బొమ్మలు చెప్పిన కథ

సురేష్ మూవీస్ వారి పై చిత్రం మార్చి రెండవ వారంలో విడుదల కాగలదు.

కాంతారావు, కృష్ణ, విజయ నిర్మల, విజయలలిత, రాజబాబు, సంధ్యారాణి ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు-జి. విశ్వనాథం.

నవయుగవారి ద్వారా విడుదల అవుతున్న ఈ చిత్రానికి నిర్మాత డి. రామానాయుడు.

● అక్కినేని ద్విపాత్రాభినయం

సురేష్ [illegible] తదుపరి చిత్రంలో శ్రీ అక్కినేని ద్విపాత్రాభినయం చేయనున్నారు. ఇతర ముఖ్యపాత్రలలో జగ్గయ్య, నాగభూషణం, సత్యనారాయణ, రామదాసు, [illegible] విజయ, భారతి, ఋష్యేంద్రమణి, పండరీబాయి వగైరాలు నటిస్తున్నారు.

మరో ప్రపంచం

అక్కినేని [illegible] ప్రయోజనాత్మక చిత్రం 'మరో ప్రపంచం' గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2 న విడుదల చేయాలని సంకల్పిస్తున్నారు.



కథ - శ్రీ [illegible] అక్కినేని స్క్రీన్ ప్లే, దర్శకత్వం - ఆదుర్తి, సంగీతం - కె. వి. మహదేవన్

చైత్రమాసము

"నన్ను రక్షించండి. నాకు చచ్చిపోవాలని లేదు"

ఇవి అందాల అభినేత్రి మధుబాల చివరి మాటలు. ముప్ఫై ఆరవ సంవత్సరం నిండి పది రోజులైనా తిరగకుండానే అందమైన తన భౌతిక కాయాన్ని విడచి పెట్టి వెళ్ళిపోయిన మధుబాల 1945 నుంచి 1955 వరకూ వెండి తెరకు [illegible] మహారాణి.

[illegible] ప్లాజా టాకీస్ [illegible] కుమార్ [illegible] రాష్ట్రా [illegible] ముగా [illegible] మధుబాల [illegible] ఇప్పుడు [illegible]

తుంటా అవి [illegible] పోయిన [illegible] వున్నాయి [illegible] వందా [illegible] "[illegible]" [illegible] రామన్ దర్శకత్వంలో రంగుల్లో తయారవుతున్న "జ్వాలా" [illegible] దేశంగా [illegible] "జ్వాలా" [illegible] "[illegible]" [illegible] మధు [illegible] 1966 [illegible] సిం [illegible]

[illegible]



మధుబాల

నాయకుడైన రాజకపూర్ తో అప్పట్లో కొన్ని ఫొటోలు పత్రికలో వేశారు. చూడటానికి విందుగా, ఎప్పటిలా అందంగానే వుంటే పూర్తిగా కోలుకొందన్న ధైర్యం కలిగింది అందరికీ.

ఏడేళ్ళ క్రిందటనుకొంటాను కిషోర్ కుమార్ని వివాహమాడింది మధుబాల. అప్పటికి అతని పూర్వ భార్య (రూమాగుహ) పూర్తిగా తెగతెంపులు కాలేదన్న విషయం పత్రికల్లో పెద్దదు చెలరేగిన

రెండేళ్ళకు మధుబాలకు హృద్రోగం వుందని తెలిసింది. పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా యిచ్చిన మీదట నటించడం మానివేసింది. అప్పట్లో కొంతవరకు తయారై వున్న 'షరాబీ' చిత్రం మాత్రం 'డబుల్'తో పూర్తిచేసి విడుదల చేశారు. ఈ రెండు చిత్రాలు మాత్రం యెప్పటికైనా కోలుకుంటుంది కదా అని ఆపిపెట్టారు. అసంపూర్ణమైన చిత్రాలు విడుదలకాక 'జ్వాలా' విడుదల కావచ్చుగాని 'ఛాలాక్' మాత్రం వెలువడటం అనుమానమని తెలిసిన వారి అంచనా.

మధుబాల బేబీ ముంతాజ్‌గా కొన్ని చిత్రాలలో నటించింది. వాటిలో చెప్పుకోదగినవి బాంబే టాకీస్ వారి 'బసంత్' ముంతాజ్ శాంతి, ఉల్లాస్ తనయగా నటించటమేకాక నృత్యంచేస్తూ కొన్ని పాటలూ తన స్వంత కంఠంతోనే పాడింది వయసు వచ్చిన తరువాత నాయికగా మొదటి చిత్రం కిదార్ శర్మ నిర్మించిన 'నీల్ కమల్' ఇందులో రాజ్‌కపూర్‌కి కూడా నాయకుడిగా మొదటి అవకాశమే. 1947 లో విడుదలైన ఈ చిత్రం పరాజయం పొందినది. కానీ దర్శకుడే ప్రాధాన్యమిచ్చి నటించిన 'అమర్ ప్రేమ్' కూడా అంతంత మాత్రంగానే వున్నా, మధుబాల నటనకు పండా కాపాడినది ఆమె అందం.



భలే అబ్బాయిలు లో నూతన తార

ఒకొక్క నటిగా ఉండా తెలుసు ఆని పిచి పిచి ఆ. ఆమెల్ ప్రేమ హి స్తున్న ప్రణ్యమైన 'మహల్' లో నాయకుడు అశోక్ కుమార్. ప్రేక్షకుల విశేష ప్రశంసలు, విజయాన్ని, పత్రికల ప్రశంసలనూ ఈ చిత్రం సాధించటంతో మధుబాల దృష్టతార అభిమానంగా వెలగటం మొదలుపెట్టింది.



"కథానాయకుడు" లో "కథానాయకుడు" రామారావు

మొత్తంమీద మధు బాల సుమారు తొంభై చిత్రాలలో నటించింది. వీటిలో "తీరందాజ్", "సాకీ" వంటి పంఢిత మయ చిత్రాలూ వున్నవి. "బాయ్ ఫ్రెండ్" బాలినోట్", వంటి చెత్త చిత్రాలు వున్నవి "చల్తీకా నామ్ గాడీ", "అమర్", "మిస్టర్ అండ్ మిసెస్ 55" "ముగల్ అజం" వంటి ఉత్తమ చిత్రాలూ వున్నవి.

దిలీప్, మధుబాల మొదటి విడిపోక్కనా [అమర్, మొగల్ ఆజం, తరానా, సంగ్దిల్] ఆనాటి ప్రముఖ నటులందరితోనూ విజయవంతమైన చిత్రాలలో పాల్గొన్నది. మధుబాల, దేవానంద్ [పసారాలా, కాలాపానీ,] మధుబాల, అశోక్ కుమార్ [ఏక్ పాల్, మహల్, చల్తీకా నామ్ గాడీ] ప్రదీప్ కుమార్ [షిరీన్ ఫర్హాద్, రాజ్ హట్], షమ్మీకపూర్ [రైల్ కా డిబ్బా], భారత్ భూషణ్ [బర్సాత్ కీ రాత్, గేట్ వే ఆఫ్ ఇండియా, ఫాగున్] వీరందరూ మధుబాల నాయికగా రాణించిన వారే.

కిషోర్ కుమార్ తో 'ఢాకే కీ మల్ మల్', 'హాఫ్ టికెట్', "ఝుమ్రూ", "మెహలోంకే ఖ్వాబ్" "హౌరా బ్రిడ్జ్" ఇత్యాది చిత్రాలలో నటించింది.

తన తండ్రి ఆటాఉల్లాఖాన్ అధ్వర్యాన "నాతా", "మెహలోంకే



సప్తస్వరాలులో కాంతారావు, రాజశ్రీ

"క్యాప్" ఇతర చిత్రాలు నిర్మించింది. ఇవి అంతగా విజయవంతం పొందకపోవడంతో నిర్మాణ కార్యక్రమానికి స్వస్తి చెప్పడం జరిగింది

మధుబాల నలుగురు అక్కచెల్లెళ్ళు. అందరిలో చిన్నది "హాంకాం జమా" చిత్రంలో నటించింది. అలాగే స్విన్ "రైల్ కా డిబ్బా" చిత్రంలోను, చలచర్ "మదర్ ఇండియా" "జిస్ దేశ్ మే గంగా బహతీ హై" చిత్రాలలోనూ నటించారు. వీరందరికి మధుబాల పోలికలు ప్రస్ఫుటంగా వున్నా మధుబాల కీర్తి రాలేదు.

కడపటి విడుదలైన మధుబాల చిత్రం "షరాబీ"

ఇటువంటి తారకు 36 ఏళ్ళకే నూరేళ్ళు నిండటం విధివిలాసం.


●●●

"కథానాయకుడు"లో
జయలలిత





బొమ్మలు చెప్పిన
కథలో
విజయనిర్మల


ఎక్కువ
సువాసన
ఎక్కువ
మెత్తదనము
CINTHOL
మెత్తనిది, పూవువలె తాజాయైనది,
సువాసనగలది
పాటిలేని క్రిమి సంహారి జి-11 గల
సింథాల్ టాయిలెట్ పౌడరు చాల సేపు నిలిచే
సువాసన మరియు పట్టువంటి మెత్తదనముతో
మీ చర్మమునకు అంటుకొని ఉండి,
మీకు రోజంతా రక్షణ కలిగిస్తుంది.
జి-11 గల
సింథాల్ మీకు

